ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 04-10-2025 సంపుటి : 1 సంచిక :110 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు




- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు.
- భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మిగతా 2లో

స్వదేశీ కొనుగోళ్లు నినాదంగా కాదు, ఉద్యమంలా సాగాలని ఉద్ఘాటన

భారతీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా మారాలని ఆకాంక్ష

ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగిలిపోకూడదని, అదొక మహోద్యమంగా మారినప్పుడే దేశం ఆర్థికంగా అగ్రస్థానానికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు.

'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి.

మన ఉత్పత్తులను మనమే వినియోగించుకుంటే, డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని అన్నారు.

### భారతదేశమే అతిపెద్ద మార్కెట్...


# శాసించే స్థాయికి రావాలి

**విజయవాడలో ఖాదీ సంతను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి భారత్ ఎదగాలి**

**2047 నాటికి ఆర్థికంగా అగ్రస్థానం మనదే ధీమా**

ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగతా 2లో





## ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు



- కర్ణాటక ప్రభుత్వం మరోసారి ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడానికి సిద్ధమవుతుంటే.. సీఎం చంద్రబాబు కనీసం నోరెత్తకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- గతంలో 1995లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఇదే ఆల్మట్టి ఎత్తు పెంచడంతో రాయలసీమకు అన్యాయం జరగ్గా.. మరలా మరోసారి ఎత్తు పెంచాలన్న నిర్ణయంతో రాయలసీమతో పాటు పల్నాడు, ఒంగోలు వంటి ప్రాంతాలు ఏడారిగా మారడం ఖాయమని హెచ్చరించారు. మిగతా 2లో

## 'భారత్ అలాంటి దేశమేం కాదు.. అది అమెరికాకే ప్రమాదం'

వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రభుత్వ ఒత్తిళ్లపై భారత్ ఏనాటికీ తలవంచబోదని అన్నారు.



భారత్‌తో రష్యా సంబంధాలపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రభుత్వ ఒత్తిళ్లపై భారత్ ఏనాటికీ తలవంచబోదని అన్నారు.ఈ క్రమంలో అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే.. భారతదేశం ఎప్పటికీ అవమానాన్ని మిగతా 2లో

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 57 మంది మృతి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన పీస్ డీల్‌కు హమాస్ ఇంకా అంగీకరించకపోవడంతో గాజా పట్టణంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలు మరింత ఉధృతమయ్యాయి.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన పీస్ డీల్‌కు హమాస్ ఇంకా అంగీకరించకపోవడంతో గాజా పట్టణంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలు మరింత ఉధృతమయ్యాయి.గత కొద్ది రోజులుగా గాజా ప్రాంతంలో మిగతా 2లో

## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్ గేట్స్

భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించిన బిల్ గేట్స్

ఆవిష్కరణల రంగంలో ఇండియా ఓ గ్లోబల్ లీడర్ అని కితాబు

'వికసిత భారత్ 2047' లక్ష్యానికి మద్దతుగా ప్రకటన



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, మిగతా 2లో

## రూ.1,000 కోట్లు బకాయి, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి



- కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద దాదాపు రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
- ఈ మేరకు ఆయన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్ సంతకాలతో కూడిన లేఖను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రాశారు.

కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద మిగతా 2లో

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం

ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు.నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు.

### అలయ్ బలయ్ సంప్రదాయం కాదు..

# తెలంగాణ ఆత్మ

**తెలుగు రాష్ట్రాల సీఎంలకు బండారు దత్తాత్రేయ పిలుపు**

**ఇరువురు సమన్వయంతో ముందుకు సాగాలి : హర్యానా మాజీ గవర్నర్**

**అభివృద్ధి విషయంలో ఒకరినొకరు ఆటంకం కలిగించుకోవద్దు**

**ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి**

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మిగతా 2లో





## ఐ లవ్ మోడీ అనొచ్చు కానీ ఐ లవ్ మొహమ్మద్ అనకూడదా?

- దేశంలో ఐ లవ్ మోడీ అని చెప్పడం ఆమోదోగ్యమే కానీ ఐ లవ్ మొహమ్మద్ అని చెబితే అభ్యంతరాలు వ్యక్తం అవుతాయని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.
- ఈ దేశం ఎక్కడికి వెళుతోందని ప్రశ్నించారు. యూపీలోని బరేలీలో ఐ లవ్ మొహమ్మద్ పోస్టర్లపై నిరసనల నేపథ్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఓ సభలో ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు.

దేశంలో ఐ లవ్ మోడీ అని చెప్పడం ఆమోదోగ్యమే కానీ ఐ లవ్ మొహమ్మద్ అని చెబితే అభ్యంతరాలు వ్యక్తం అవుతాయని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.ఈ దేశం ఎక్కడికి వెళుతోందని ప్రశ్నించారు. యూపీలోని బరేలీలో ఐ లవ్ మొహమ్మద్ పోస్టర్లపై మిగతా 2లో

## రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారు

**ఏపీని ఈ రకంగా దెబ్బతీస్తుంటే ఎలా బాబూ?**

రాష్ట్ర ప్రయోజనాల్ని గాలి కొదిలేశారంటూ చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చకాచకా అడుగులేస్తుంటే, వారి కేబినెట్లో వారు ఎత్తు పెంచడానికి ఆమోదం తెలుపుకుంటే, కనీసం మీకు చీమకుట్టినట్టైనా లేదా అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

రాష్ట్రానికి సంబంధించిన హక్కులను కాపాడే



రాష్ట్ర ప్రయోజనాల్ని గాలి కొదిలేశారంటూ చంద్రబాబుపై

## దసరా రోజు పూలకించిన సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు.

గ్రామస్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. అన్ని విధాల అభివృద్ధి జరగాలి అని ఆకాంక్షించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన

## పంటల నష్టాన్ని ప్రాథమిక అంచనా వేయండి

**అది భారత్‌కు అతిపెద్ద ముప్పు**

భారీ వర్షాలు.. అధికారులకు మంత్రి ఆదేశాలివే

వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఒడిశా గోపాల్ పూర్ దగ్గర తీవ్ర వాయుగుండం పరిస్థితిపై అధికారులను



వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

## 'భారత్ అలాంటి దేశమేం కాదు.. అది అమెరికాకే ప్రమాదం'

అంగీకరించబోదని అన్నారాయన.అక్టోబర్ 2న దక్షిణ రష్యాలోని సోచీలో జరిగిన అంతర్జాతీయ వాల్దాయ్ చర్చా వేదికలో ఆయన ప్రసంగించారు. భారత్ సహా 140 దేశాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు తగ్గించమని భారత్‌పై అమెరికా ఒత్తిళ్లు చేయడం పట్ల పుతిన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు అమెరికా ఆర్థిక వ్యవస్థకే నష్టాన్ని కలిగిస్తాయని అన్నారాయన.భారతదేశం ఎప్పటికీ అవమానాన్ని అంగీకరించదు. ఒకవేళ రష్యా చమురు కొనుగోలు ఆపితే 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు ఆ దేశానికి నష్టాలు తప్పవు. మోదీ నా స్నేహితుడు. ఆయన గురించి నాకు బాగా తెలుసు. కాబట్టి ఆయన అలాంటి నిర్ణయాలు తీసుకునే వ్యక్తి కాదు. భారత ప్రజలు తమ నాయకత్వ నిర్ణయాలను గమనిస్తారు. వారు ఎప్పటికీ ఇతరుల ముందు అవమానాన్ని సహించరు అని అన్నారు.ఇలాంటి ఒత్తిడులు అమెరికా ఆర్థిక వ్యవస్థకే నష్టాన్ని కలిగిస్తాయని ట్రంప్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఇలాంటి నిర్ణయాలతో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు పెంచాల్సి వస్తుంది. దీని వల్ల అమెరికా ఆర్థిక వృద్ధే మందగిస్తుంది" అని పుతిన్ హెచ్చరించారు.ప్రధాని మోదీతో నాకున్న సంబంధం ఆత్మీయత, నమ్మకంతో నిండినది.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 57 మంది మృతి

ఉద్రిక్తతలు పెరుగుతుండగా, నిన్నటి నుంచి పలుచోట్ల ఇజ్రాయెల్ సైన్యం నిర్వహించిన దాడుల్లో 57 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఈ దాడులు ప్రాంతంలో మానవతా సంక్షోభాన్ని మరింతగా తీవ్రమయ్యేలా చేశాయని అంతర్జాతీయ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.వైద్యాధికారుల సమాచారం ప్రకారం.. సౌత్ గాజాలో 27 మంది, ఆహార పంపిణీ కేంద్రాల వద్ద 30 మంది ప్రాణాలు కోల్పోయారు. సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అంతర్జాతీయ సమాజాన్ని కదిలిస్తోంది. గాజాలో ఇప్పటికే ఆహారం, ఔషధాలు, తాగునీటి కొరతలు ఉన్న నేపథ్యంలో ఈ దాడులు పరిస్థితిని మరింత దారుణంగా మార్చుతున్నాయి. గాజా ప్రాంతం అంతర్జాతీయ మానవతా చట్టాలను ఉల్లంఘించే స్థాయికి చేరుకుంటోందని ఐక్యరాజ్యసమితి సహా అనేక దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.అదే సమయంలో గాజాకు మానవతాసాయాన్ని అందించేందుకు వచ్చిన 40కి పైగా షిప్పులను ఇజ్రాయెల్ బలగాలు అడ్డుకున్నాయి. దీని వల్ల ఆహారం, మందులు, ఇంధనం వంటి అత్యవసర సరఫరాలు ఆలస్యమవుతున్నాయి. ఈ పరిణామం వల్ల గాజా ప్రజలు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇరుపక్షాలు చర్చలకు రాకుండా సైనిక చర్యలు కొనసాగితే ఈ ప్రాంతం మరింత హింసాత్మకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మొత్తంగా, పీస్ డీల్ ఆమోదం లేకపోవడం గాజా ప్రజలకు విపత్తుగా మారింది.

## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్ గేట్స్

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా ఉందని ఆయన కొనియాడారు. భారత పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సులేట్ జనరల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బిల్ గేట్స్ మాట్లాడుతూ... "ఈ రోజు భారత్ ఆవిష్కరణల్లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను కాపాడి, మెరుగుపరిచే పరిష్కారాలను అందిస్తోంది. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో భారత్‌తో మా భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. గాంధీజీ ఆశయాలైన సమానత్వం, గౌరవం తమ ఫౌండేషన్ పనికి పునాది వంటివని గేట్స్ పేర్కొన్నారు.ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. వాషింగ్టన్, సియాటిల్ నగర ప్రభుత్వాల నుంచి సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.1,000 కోట్లు బకాయి, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి

దాదాపు రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ మేరకు ఆయన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్ సంతకాలతో కూడిన లేఖను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రాశారు. కంటోన్మెంట్ బకాయిలను సకాలంలో క్లియరెన్స్ చేయడం వలన రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజా మౌలిక సదుపాయాలు కల్పించడం వారికి అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లోని కొన్ని రక్షణ భూములను కీలకమైన ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెట్టడానికి సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని రక్షణ మంత్రిత్వ శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, సికింద్రాబాద్ లో నివసిస్తున్న ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో, పౌర సౌకర్యాలను మెరుగుపరచడంలో రక్షణ శాఖ భూములు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐ లవ్ మోడీ అనొచ్చు కానీ ఐ లవ్ మొహమ్మద్ అనకూడదా?

ప్రేమిస్తున్నానని చెబితే అభ్యంతరం తెలుపుతారని వ్యాఖ్యానించారు.తాను ఒక ముస్లీం అని దానికి కారణం మొహమ్మద్ అని అన్నారు. అంతకు మించి ఏమీ లేదన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం 17 కోట్ల మంది భారతీయులు పోరాడారని చెప్పారు. ఇదిలా ఉంటే సెప్టెంబర్ 26న బరేలీలో పోస్టర్లపై ఆందోళన మొదలైంది. హజ్రత్ దర్గా బయట పలువురు నిరసన తెలపగా పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై రాళ్లదాడి జరిగింది. ఈ నిరసనల నేపథ్యంలో అక్టోబర్ 2 నుండి ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. జిల్లాల్లో పోలీసులు, పారామిలటరీ దళాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.నేతలు అధికారంలో ఉన్నప్పుడు సెల్యూట్ లు కొట్టిన వాళ్లే.. ఒకసారి అధికారం కోల్పోయాక అదే నేతలతో అనుచితంగా ప్రవరిస్తున్న ఘటనలు తెలుగు రాష్ట్రాలతో పాటు చాలా చోట్ల చూస్తూనే ఉన్నాం.ంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి గుర్తుచేసేందుకు ఎంఐఎం అధినేత ఇవాళ దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ ఉదాహరణ చెప్పారు.నిరసనల నేపథ్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఓ సభలో ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా మోడీని ప్రేమిస్తానున్నాను అని చెబితే మీడియా కూడా సంతోషిస్తుందని అన్నారు. అదే నేను మొహమ్మద్ ను

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ రంగంలో విదేశాలకు ఎగుమతులు పెరిగాయని గుర్తుచేశారు పీవీఎన్ మాధవ్.రాజమండ్రి సుబ్రహ్మణ్యం మైదానంలో ఖాదీ సంతను పీవీఎన్ మాధవ్ సందర్శించారు. ఖాదీ వస్త్రాలు వినియోగిస్తామని పీవీఎన్ మాధవ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జీఎస్టీ గురించి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జీఎస్టీ 2.0ని కాంగ్రెస్ రాష్ట్రాలు కూడా అంగీకరించిన విషయం రాహుల్ గాంధీకి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు పీవీఎన్ మాధవ్.దేశ ఆర్థిక స్వావలంబన కోసం మరోసారి స్వదేశీ ఉద్యమం చేపట్టామని నొక్కిచెప్పారు. కూటమి ప్రభుత్వం సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. తగ్గించిన జీఎస్టీని ఆరు సంవత్సరాల వరకు కేంద్రమే భరిస్తుందని తెలిపారు.పెట్రోల్‌పై జీఎస్టీని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించట్లేదని చెప్పుకొచ్చారు. పెట్రోల్‌పై కేంద్రం విధిస్తున్న జీఎస్టీ 18 శాతమేనని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వాలు విధించే జీఎస్టీ దీనికి రెండు రెట్లు అదనంగా ఉంటోందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్‌పైనా ఒకే రేటును తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు

కర్ణాటక ప్రభుత్వం మరోసారి ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడానికి సిద్ధమవుతుంటే.. సీఎం చంద్రబాబు కనీసం నోరెత్తకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ఆ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. గతంలో 1995లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఇదే ఆల్మెట్టీ ఎత్తు పెంచడంతో రాయలసీమకు అన్యాయం జరగ్గా.. మరలా మరోసారి ఎత్తు పెంచాలన్న నిర్ణయంతో రాయలసీమతో పాటు పల్నాడు, ఒంగోలు వంటి ప్రాంతాలు ఏడారిగా మారడం ఖాయమని హెచ్చరించారు.ఇంత జరుగుతున్నా సీఎం చంద్రబాబు దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడంపై తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ప్రజలు, ప్రజా సంఘాలతో కలిసి ఆందోళనచేస్తామని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..కూటమి ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో రాష్ట్రం పూర్తిగా వెనుకబాటుకు గురవుతుంది. అన్నిరంగాలను ప్రభుత్వం నాశనం చేస్తుంది. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పరిపాలన చేస్తూ భవిష్యత్ తరాలకు, రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నారు.

## ఎన్‌సీఆర్‌బీ డేటా.. ఎల్లో మీడియా వక్రీకరణ: కైలే అనిల్

రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలపై ఎన్‌సీఆర్‌బీ నివేదికలోని వాస్తవాలను కూడా చంద్రబాబు కోసం వక్రీకరించే దుస్థితికి ఎల్లో మీడియా దిగజారిందని, ఆ నివేదికను ఉటంకిస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై పచ్చి అబద్ధాలను అచ్చేసిందని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్ మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని పండుగలా జరిపించి, విత్తనం నుంచి విక్రయం వరకు వారికి అండగా నిలబడటం వల్ల గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని అన్నారు.వ్యవసాయం దండగ అని నమ్మే చంద్రబాబు సుదీర్ఘ పాలనలో రైతులకు కష్టాలు, కడగండ్లు, ఆత్మహత్యలు తప్ప మరేమీ దక్కలేదని మండిపడ్డారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులను తక్షణం ఆదుకున్న మానవత్వం వైఎస్ జగన్‌ది అయితే, వారి కుటుంబాలను గాలికి వదిలేసిన రాక్షసత్వం చంద్రబాబుదేనని దుయ్యబట్టారు.

# అలయ్ బలయ్ సంప్రదాయం కాదు..తెలంగాణ ఆత్మ

కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది.

తెలంగాణ ఆత్మ..

అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు.

పరిపాలన సౌలభ్యం కోసమే..

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరాతోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబులకు హర్యాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కీలక పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని కోరారు. అభివృద్ధి విషయంలో ఒకరికి ఒకరు ఆటంకాలు కలిగించుకోవద్దని చెప్పారు. ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. అలయ్ - బలయ్‌తో తెలుగు ప్రజలంతా కలిసి ఉండే వాతావరణం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వీహెచ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సహా రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖులు హాజరయ్యారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమన్వయంతో ముందుకు సాగాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉభయ రాష్ట్రాల అభివృద్ధి విషయంలో ఒకరికొకరు ఆటంకాలు కలిగించకూడదని సూచించారు.ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అలయ్'-బలయ్'తో తెలుగు ప్రజలంతా కలిసి ఉండే వాతావరణం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశమే అతిపెద్ద మార్కెట్... శాసించే స్థాయికి రావాలి

మిగిలిపోకూడదని, అదొక మహోద్యమంగా మారినప్పుడే దేశం ఆర్థికంగా అగ్రస్థానానికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన 'ఖాదీ సంత' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

స్వదేశీ స్ఫూర్తితో ఖాదీ సంత

ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి తొలుత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు. స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను గుర్తుచేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్టాల్‌ను కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఉన్న రాట్నంపై నూలు వడికి గాంధీజీని స్మరించుకున్నారు. విజయదశమి పర్వదినాన ప్రారంభించిన ఈ స్వదేశీ సంత కార్యక్రమం గొప్ప విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ స్వదేశీ సంత భవిష్యత్తులో గ్లోబల్ సంతగా ఎదగాలని ఆకాంక్షించారు.

స్వదేశీ నినాదం కాదు.. ఉద్యమం కావాలి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "భారతదేశానికి ఉన్న అతిపెద్ద బలం, సంపద మన జనాభాయే. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ మన దేశమే. 'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి. మన ఉత్పత్తులను మనమే వినియోగించుకుంటే, డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని అన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీజీ విదేశీ వస్త్రాలను తగలబెట్టమని ఇచ్చిన పిలుపు ఉద్యమానికి ఎలా ఊపిరి పోసిందో గుర్తుచేశారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, గ్రామ స్వరాజ్య మార్గాలతో పాటు స్వదేశీ నినాదాన్ని కూడా నేడు ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదంలాగే, స్వదేశీ ఉద్యమాన్ని మళ్లీ పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.

2047 నాటికి ఆర్థిక అగ్రస్థానం లక్ష్యం

భారతదేశం నేడు అత్యంత పటిష్టమైన స్థితిలో ఉందని చంద్రబాబు అన్నారు. "ఒకప్పుడు చిన్న శాటిలైట్ ప్రయోగానికి కూడా ఇతర దేశాలపై ఆధారపడేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులు కూడా ఉపగ్రహాలు తయారు చేసి ప్రయోగించే స్థాయికి చేరుకున్నాం. కోవిడ్ మహమ్మారి సమయంలో మన దేశంలో తయారైన వ్యాక్సిన్లే ప్రపంచ దేశాల ప్రజల ప్రాణాలను కాపాడాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి అగ్రస్థానంలో నిలుస్తాం. ఇదే మనం భరతమాతకు ఇచ్చే నిజమైన నివాళి" అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ 2.0 వంటి సంస్కరణలు ప్రజల కొనుగోలు శక్తిని పెంచుతున్నాయని, వాటి ఫలాలు అందరికీ సమానంగా అందుతున్నాయని వివరించారు.

స్థానిక ఉత్పత్తులకు ప్రపంచ ఖ్యాతి

ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ తీసుకురావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. "కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, చేనేత వస్త్రాలు, కొబ్బరి ఉత్పత్తులు వంటి ఎన్నో నాణ్యమైన వస్తువులు మన రాష్ట్రంలో తయారవుతున్నాయి. వీటిని మనమే ప్రోత్సహించాలి. గతంలో మేం ప్రమోట్ చేసిన అరకు కాఫీ నేడు అంతర్జాతీయంగా గొప్ప బ్రాండ్‌గా మారింది. అదే విధంగా మిగతా ఉత్పత్తులకు కూడా గుర్తింపు తీసుకురావాలి" అని తెలిపారు. ఏటికొప్పాక, కొండపల్లి కళలతో పాటు చేనేత పరిశ్రమను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని తీసుకొచ్చి యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

# రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారు

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చకాచకా అడుగులేస్తుంటే, వారి కేబినెట్లో వారు ఎత్తు పెంచడానికి ఆమోదం తెలుపుకుంటే, కనీసం మీకు చీమకుట్టినట్టైనా లేదా అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. చంద్రబాబూ.. మీరు రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారు. రాష్ట్రానికి సంబంధించిన హక్కులను కాపాడే ఉద్దేశం ఏ కోశానా మీలో కనిపించడంలేదు. ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చకాచకా అడుగులేస్తుంటే, వారి కేబినెట్లో వారు ఎత్తు పెంచడానికి ఆమోదం తెలుపుకుంటే, కనీసం మీకు చీమకుట్టినట్టైనా లేదు. అనేక ప్రాంతాలు సాగునీరు, తాగునీరు లేక ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉన్నాసరే మీరెందుకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు? రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన స్థానంలో ఉన్న మీరే, రాష్ట్రాన్ని ఈ రకంగా దెబ్బతీస్తుంటే ఎలా? రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతే మీకెందుకు ఆ పదవి? మీరు రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారు. రాష్ట్రానికి సంబంధించిన హక్కులను కాపాడే ఉద్దేశం ఏ కోశానా మీలో కనిపించడంలేదు. ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం చకాచకా అడుగులేస్తుంటే, వారి కేబినెట్లో వారు ఎత్తు పెంచడానికి ఆమోదం తెలుపుకుంటే, కనీసం గతంలో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కృష్ణాజలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. 1995లో ఆల్మట్టి ఎత్తు 509.016 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు నీటిని నిల్వ చేయడానికి అవసరమైన పనులు, స్పిల్‌వే సహా, గేట్ల నిర్మాణ పనులు జరుగుతుంటే అప్పట్లో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నా, మీ ఎంపీల బలంమీదే అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉన్నా, 1995-2004వరకూ కేంద్రంలో చక్రం తిప్పినట్టుగా మీకుమీరే గొప్పలు చెప్పుకున్న కాలంలో, మీకున్న రాజకీయబలాన్ని రాష్ట్ర ప్రయోజనాలకోసం వాడలేదన్నది నిజమే కదా? సుప్రీంకోర్టు ఆదేశాలతో 519 మీటర్లకు పరిమితం అయినా, చివరకు మీ హయాంలోనే తాను కోరుకున్న స్థాయిలో ఆల్మట్టి స్పిల్‌వే సహా గేట్లు పెట్టేందుకు అవసరమైన పనులు కర్ణాటక ప్రభుత్వం పూర్తిచేసిందనేది వాస్తవం కాదా?గడచిన రెండున్నర దశాబ్దాలుగా, వర్షాభావం నెలకొన్న సంవత్సరాల్లో ఆల్మట్టి ఎత్తు పెంపు ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. రాష్ట్రంలో కృష్ణాజలాలపై ఆధారపడ్డ ప్రాంతాలు ఎంతగా దెబ్బతింటున్నాయో, తాగునీరు లేక ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. ఇవన్నీ మీ వైఫల్యాల పుణ్యమే కదా చంద్రబాబుగారూ? ఇప్పుడు మళ్లీ, మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే, మళ్లీ ఆల్మట్టి లో 519 మీటర్ల నుంచి 524.256 మీటర్ల కు పెంచి నీటిని నిల్వ చేయడానికి కర్ణాటక ప్రభుత్వం అన్నిరకాలుగా సిద్ధమయ్యింది. నీటినిల్వ సామర్థ్యాన్ని 129.72 టీఎంసీల నుంచి ఏకంగా 279.72 టీఎంసీలకు పెంచాలని నిర్ణయం తీసుకోవడమే కాదు, దీనికోసం రానున్న 3 ఏళ్లలో రూ.70వేల కోట్లు ఖర్చు చేయాలని నిశ్చయించింది. ఇంత జరుగుతున్నా మీలో కదలిక కనిపించడంలేదు చంద్రబాబుగారూ? ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వంలో మీరు చక్రం తిప్పుతున్నారని మీరు, మీ ఎల్లోమీడియా రోజూ ప్రచారం చేసుకుంటున్నారు. పైగా మీ ఎంపీల బలంమీదే కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉందన్న మాటకూడా వాస్తవమే. మరి అలాంటప్పుడు మీకున్న రాజకీయ బలాన్ని ఉపయోగించి, ఒత్తిడి తెచ్చి తద్వారా పనుల నిలుపుదలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదేశాలు ఎందుకు ఇప్పించలేక పోతున్నారు? కర్ణాటక మంత్రివర్గం సెప్టెంబరు 16న నిర్ణయం తీసుకుంటే ఇప్పటివరకూ మీరెందుకు స్పందించడంలేదు? అసలు రాష్ట్రం అంటే మీకు పట్టింపు ఉందా? లేదా? మరోవైపు జస్టిస్ బ్రిజేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన కృష్ణా జలవివాద ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం తరఫున వినిపిస్తున్న వాదనలు అత్యంత బలహీనంగా ఉన్నాయి. కృష్ణా నదిలో 75% నీటిలభ్యత ఆధారంగా చేసిన %ఖఔఱ%-2 తీర్పు అమల్లోకి వస్తే, రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతుంది. ఆ స్థాయిలో నీటి లభ్యత పరిగణలోకి తీసుకున్న పరిస్థితుల్లో, దాన్ని ప్రామాణికంగా తీసుకుని కేటాయింపులు చేయడం వల్ల రాష్ట్రానికి ఊహించని విధంగా నష్టం జరుగుతుంది. కరువు వస్తే రాష్ట్రమే భరించాలి, ఎలాగూ దిగువ రాష్ట్రం మనదే కాబట్టి వరద వచ్చినా రాష్ట్రమే ఆ నష్టాన్ని భరించేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రతికూల పరిస్థితులు మరింత తీవ్ర రూపం దాలుస్తాయి.కాని మీరు ఇప్పుడు సమర్థవంతంగా వాదనలు వినిపించి, రాష్ట్ర హక్కులను కాపాడ్డంలో చిత్తశుద్ధి చూపడంలేదు. చంద్రబాబు మీరు ఇప్పటికైనా మేలుకోండి. కేంద్రంలో ఎంపీల సంఖ్యాపరంగా మీకున్న బలాన్ని ఉపయోగించుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి. ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవడంతోపాటు, %ఖఔఱ%-2 విచారణపై దృష్టిపెట్టి, సమర్థవంతమైన వాదనలు వినిపించండి.

# పంటల నష్టాన్ని ప్రాథమిక అంచనా వేయండి

తీవ్ర వాయుగుండం పరిస్థితిపై అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో వ్యవసాయ, హార్టికల్చర్ పంటల నష్టాన్ని ప్రాథమిక అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఇతర జిల్లాల వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులను, సిబ్బందిని ఉపయోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంటుందని, అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురవడంతో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల ఇరిగేషన్ అధికారులకు మంత్రి ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.కాగా.. పార్వతీపురం మన్యం జిల్లాలో ఒరిస్సా లో కురుసు కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి నదికి వరద పోటెత్తింది. కొమరాడ మండలం కల్లికోట, మాదలింగ తదితర గ్రామాలను వరద ప్రవాహం చుట్టుముట్టింది. నాగావళి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకాన్ని ఎప్పటికీ అప్రమత్తం చేశామని.. నష్టపోయిన రైతాంగాన్ని, నిర్వాసితులను అన్ని విధాల ఆదుకోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు.అలాగే శ్రీకాకుళం జిల్లా వంశధార నది పరివాహక ప్రాంతంలో దిగువున ఉన్న గ్రామ ప్రజలకు రెండవ ప్రమాద హెచ్చరిక చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. వంశధార నదికి 83,258 క్యూసెక్కుల నీరు వస్తోందని.. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ స్వప్నిల్ ఆదేశించారు.నరేంద్ర మోదీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నాయంటూ విమర్శించారు.దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియాలో ఈఐఏ యూనివర్శిటీలో విద్యార్థులను రాహుల్ కలిశారు. దీనిలో భాగంగా ప్రసంగించిన రాహుల్.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంపై విమర్శలే లక్ష్యంగా మాట్లాడారు.' ప్రజాస్వామ్యం అనేది ప్రతీ ఒక్కరికీ చోటును కల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ప్రజాస్వామ్యంపై అన్ని వైపుల నుంచి దాడులు జరుగుతున్నాయి. భారత దేశ జనాభా 140 కోట్లు ఉంది. చైనా పరంగా చూస్తే భారత్ అనేది పూర్తిగా భిన్నం. చైనా అనేది కేంద్రీకృత వ్యవస్థలా ఏకరీతిలో ఉంది. భారత్ వికేంద్రీకృతమై ఉంది. సంస్కృతులు, సంప్రదాయాలు మరియు మతాలను కలిగి ఉంది. భారతదేశం చాలా సంక్లిష్టమైన వ్యవస్థను కలిగి ఉందిచైనా చాలా కేంద్రీకృతమై, ఏకరీతిగా ఉంది. భారతదేశం వికేంద్రీకృతమై ఉంది బహుళ భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, మతాలను కలిగి ఉంది. భారతదేశం చాలా సంక్లిష్టమైన వ్యవస్థను కలిగి ఉంది. ప్రపంచానికి ఏమి కావాలో దాన్ని సమకూర్చే శక్తి భారత్ వద్ద ఉంది. కానీ పరిస్థితి మరోలా ఉంది. ప్రస్తుత భారత్ ఒకే లైన్‌లో లేదు. నాయకులు తప్పుడు మార్గంలో నడిపిస్తున్నారు. వాటిని సరిదిద్దుకోవాలి. అందులో ప్రధానమైనది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి ఒకటి' అంటూ విమర్శించారు.రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. రాహుల్ గాంధీ ప్రచార ఆర్భాట నాయకుడే తప్ప ఏమీ లేదంటూ కౌంటరిచ్చింది. విదేశీ గడ్డపై భారత్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడమే ఇందుకు నిదర్శనమంటూ ధ్వజమెత్తింది. భారత్‌లో జరుగుతున్న అభివృద్ధి రాహుల్ కనిపించడం లేదా అంటూ ప్రశ్నించింది. ప్రపంచ పటంలో భారత్ గణనీయ అభివృద్ధి రాహుల్‌కు కనబడటం లేనట్లుంది అంటూ ఎద్దేవా చేసింది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. కొలంబియాలో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని, దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నమని బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది.

## దసరా రోజు పూలకించిన సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం

మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు.ప్రత్యేక హెలికాప్టర్ లో కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నేతలు కేబీఎన్ రెడ్డి, చారకొండ వెంకటేష్, వేమారెడ్డి , గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఆయన సాయంత్రం వరకు కుటుంబ సభ్యులతో గడిపారు. సాయంత్రం ముఖ్యమంత్రి తన సోదరులు తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, మనవడు రియాన్స్ రెడ్డితో కలిసి జమ్మి చెట్టు కు పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. అన్ని విధాల అభివృద్ధి జరగాలి అని ఆకాంక్షించారు. కార్యక్రమాలకు హాజరైన వారికి, గ్రామస్తులకు ముఖ్యమంత్రి పండగ శుభాకాంక్షలు తెలిపి, రాత్రి 8 గంటల సమయంలో కొడంగల్ నియోజకవర్గానికి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్న కారణంగా అధికార యంత్రాంగం కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికిని ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. ముఖ్యమంత్రి రాకతో కొండారెడ్డిపల్లి గ్రామం అంతా సందడిగా మారింది.ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు.సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు.

# కూటమి నాయకులు- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ

సూపర్ జి యస్ టి – సూపర్ సేవింగ్స్ కు సంబంధించి వారోత్సవాలలో భాగంగా వ్యవసాయ శాఖ – కూటమి నాయకుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ముందుగా ట్రాక్టర్ లను ర్యాలీ గా మండల టీడీపీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరావు ఇంటి నుండి పాత కుక్కునూరు గ్రామ సచివాయలం వరకు అక్కడి నుండి రామాలయం వరకు ర్యాలీ గా వెళ్ళి, ర్యాలీ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ షేక్ హబీబ్ భాషా వారిని కలిసి, అక్కడి నుండి ర్యాలీ గా కుక్కునూరు మండల కేంద్రానికి ఏలూరు జిల్లా వ్యవసాయ శాఖాధికారి వారు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ గా వచ్చి ఉన్నారు. ర్యాలీ లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి వారు మాట్లాడుతూ ఈ సూపర్ జి యస్ టి – సూపర్ సేవింగ్స్ ద్వారా జీఎస్టీ తగ్గింపు అనేది రైతుకి చేయూత – దేశ ప్రగతికి బాట అని, ట్రాక్టర్ లు, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12 శాతం నుండి శాతం కు తగ్గించి రైతు జీవన ప్రమాణాలు మెరుగు, ఆదాయం రెట్టింపు నకు దోహద పడుతుంది అని, గౌరవ దేశ ప్రధాన మంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారిని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీఎస్టీ తగ్గింపు లో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో ట్రాక్టర్ లు, టైర్లు, విడి భాగాలు, డ్రిప్ స్ప్రింక్లర్లు, డ్రోన్ లు, ఆక్వా కల్చర్ పరికరాలు, 12 రకాల బయోపెస్టిసైడ్ లు, పాల కాన్లు రేటులు తగ్గాయని తెలిపారు. అదే విధంగా సామాన్య ప్రజలకు కిరాణా సామాగ్రి పై 0 నుండి 5%, నిత్యవసర వస్తువులు 5%, ఆరోగ్య జీవిత భీమా పై సున్నా టాక్స్, దుస్తులు, పాద రక్షలు పై 5%, మందులు 12 నుండి 0/5% కు,



ఏసీలు, టీవీల పై, చిన్న కార్లపై జీఎస్టీ రెట్లు తగ్గించి పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ గా ఇచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుతానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వారితో పాటు, కే ఆర్ పురం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పీజీ బుజ్జిబాబు, కుక్కునూరు మండల వ్యవసాయాధికారి ఆర్. బాలాజీ, మండల తహశీల్దార్ శ్రీ పి. రమేష్, కుక్కునూరు ఎంపిడిఓ శ్రీ పి. నరసింహరావులతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు శ్రీ ములిశెట్టి నాగేశ్వరావు, మండల జనసేన అధ్యక్షుడు శ్రీ ములిశెట్టి యుగంధర్, మండల బిజెపి కోశాధికారి శ్రీ లక్ష్మణాచార్యులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం.

**కావలి గాయత్రీ**

వార్తలు కావలి పట్టణము మరియు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సాడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి గ్రామీణ ప్రాంతాల్లో ఎల్ఈడి వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్ఐవి పై విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం ద్వారా ఛాయాచిత్రాలను ప్రదర్శించి డెమోను కార్యక్రమాన్ని ప్రజలకు కన్నులు విందుగా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ,ఒకరి నుంచి ఒకరికి ఎలా వ్యాపించింది ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజంలో కలిసి జీవించే విధంగా జీవించాలని విశ్లేషణపై పూర్తి అవగాహన ఎల్. ఈ. డి.వ్యాన్ ద్వారా నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి, ఎయిడ్స్ చేత వ్యాధి సంబంధం గూర్చి సుఖ వ్యాధులు, మరియు చికిత్స గురించి కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి Apsacs యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి వివరిస్తూ, అలాగే చెడు




వ్యసనాలకు డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఈ సాడ్స్వచ్ఛంద సేవా సంస్థ విస్తృత ప్రచారణ, విశ్లేషణ జరిగించారు. ఈ కార్యక్రమంలో సాడ్స్ ప్రాజెక్టు మేనేజర్ జె.రూత్ బెనోమి, సిబ్బంది ప్రశాంతి, శ్రీ రేఖ దివ్య అనుష్క తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో భాగంగా....



**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**

రేపు (శనివారం) ఉదయం 9 గంటలకు కావలి ఎమ్మెల్యే కార్యాలయం నుండి మద్దూరుపాడు సమీపంలోని SMK కన్వెన్షన్ వరకు ఆటో లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు లబ్ది చేకూర్చాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.15 వేలు అందజేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కి కృతజ్ఞత తెలుపుతూ ర్యాలీ నిర్వహిస్తున్నామని, అనంతరం SMK కల్యాణ మండపంలో కారు, ఆటో డ్రైవర్ లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లబ్ది చేకూరని వారు తమ పేర్లను అక్కడ ఏర్పాటు చేసే డెస్క్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కావలి నియోజకవర్గంకు సంబందించి రూ. 2.83 కోట్ల లను డ్రైవర్ లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని అన్నారు. కావలి నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా ఎమ్మెల్యే కోరారు...

# అంజూరు శ్రీనివాసులుకు స్నేహితుల అపురూప బహుమతి



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**
**(రిపోర్టర్ మునిరత్నం)**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన స్నేహితులు పగడాల రాజు, మొగరాల గణేష్, కొల్లూరు హరి, పత్తి మణి, సెన్నేరు కుప్పం శేఖర్ లు ప్రత్యేకంగా చెన్నైకు చెందిన ప్రముఖ కళాకారుడు మైనంపాటి బాబు చేత 'పంచ్ నీడిల్స్ థ్రెడ్' (Punch Needles Thread) పద్ధతిలో రూపొందించిన అద్భుతమైన చిత్రపటాన్ని శ్రీనివాసులు గారికి బహుకరించారు. జీవంతంగా తీర్చిదిద్దిన ఈ కళాఖండాన్ని అందుకోవడంతో అంజూరు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా

## మతాబులు విక్రయిస్తే చర్యలు





ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ,కనిగిరి సీఐ షేక్ కాజావలి , కనిగిరి ఎస్సై టీ శ్రీరామ్ వారి సిబ్బందితో కలిసి కనిగిరి టౌన్ లో పలు ఫ్యాన్సీ స్టోర్లలో తనిఖీ చేసారు. రాబోవు దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా క్రాకర్స్, మందు గుండు సామాగ్రి లను విక్రయించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు, దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు, టిడిపి మండల నేతలకు దసరా శుభాకాంక్షలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు..


# 90% శాతం పెన్షన్ పంపిణీ : మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి







పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యెంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపినీ కార్యక్రమములో ఇప్పటి వరకు పట్టణం లో మొదటి రోజు ఇప్పటి వరకు 90% పెన్షన్ లబ్ధిదారుణకి పంపిణీ చేయటం జరిగిందని, సచివాలయం సిబ్బంధి పింఛన్ లబ్ధిదారు ఇంటికి వెళ్లి గౌరవప్రధముగా పంపిణి చేస్తున్నారనీ, ప్రతి ఒక్క లబ్ధిదారునకి ప్రభుత్వం పంపిన సందేశం వినిపిస్తున్నారని తెలిపారు. సాయంత్రము పనిలకి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు .






# ఘాటి అనుష్క రంగంలో దిగాల్సిందే..!


స్వీటీ అనుష్క ఆఫ్టర్ టూ ఇయర్స్ వస్తున్న సినిమా ఘాటి. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ లాక్ చేశారు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా తెరకెక్కించారు. అనుష్క కొద్దిపాటి గ్యాప్ తర్వాత చేసిన ఫిమేల్ సెంట్రిక్ సినిమాగా ఘాటి వస్తుంది. ఐతే ఈ సినిమా రిలీజ్ దగ్గర పడుతున్నా కూడా సినిమా ప్రమోషన్స్ లో అనుష్క ఎక్కడ కనిపించట్లేదు. డైరెక్టర్ క్రిష్ ఒక్కడే బిగ్ బాస్ అగ్నిపరీక్షలో కనిపి ంచాడు.అనుష్క వచ్చి ప్రమోషన్స్ లో పాల్గొంటేనే సినిమా గురించి అందరికీ తెలుస్తుంది. స్వీటీ అనుష్క ఫ్యాన్స్ కూడా దాని కోసమే ఎదురుచూస్తున్నారు. అసలే ఈమధ్య స్టార్ సినిమాలు కూడా సరైన ప్రమోషన్స్ ఉంటేనే ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు. ప్రమోషన్స్ లేని సినిమాలను ఆదరించే పరిస్థితి కనిపించట్లేదు. ఘాటు అనుష్క ప్రమోషన్స్ కి వస్తుందా లేదా అన్న క్లారిటీ లేదు.ఇప్పటివరకు ఘాటికి సంబంధించిన ఏ ఈవెంట్ కి అనుష్క కనిపించలేదు. సెప్టెంబర్ 5 అంటే ఇంకా 10 రోజుల్లో రిలీజ్ అవుతున్న సినిమాకు ఇలా ప్రమోషన్స్ లేకపోవడం కచ్చితంగా రిజల్ట్ మీద ఎఫెక్ట్ పడేలా చేస్తుంది. సెప్టెంబర్ 5న అనుష్క ఘాటి తో సత్తా చాటాలని చూస్తుంది. అనుష్క నుంచి వస్తున్న మరో పవర్ ఫుల్ మూవీ ఘాటి. ఐతే తన లుక్ విషయంలో మార్పుల కోసం అనుష్క సినిమాలకు దూరంగా ఉంటుంది.రెండేళ్ల క్రితం మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా చేసింది అనుష్క ఆ తర్వాత ఘాటినే చేసింది. క్రిష్ డైరెక్షన్ లో అనుష్క వేదం సినిమాలో నటించింది. ఆ సినిమాలో సరోజ పాత్రలో అదరగొట్టేసింది. ఇన్నాళ్లకు మళ్లీ క్రిష్ తో ఘాటి సినిమా చేసింది అనుష్క. క్రిష్ కూడా పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా నుంచి బయటకు వచ్చి ఘాటిని పూర్తి చేశారు. ఈ సినిమాతో ఆయన కూడా తన మార్క్ చూపించాలని చూస్తున్నారు.ఘాటి సినిమాను యువి క్రియేషన్స్ నిర్మించారు. ఐతే ఈ సినిమాకు పోటీగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారి మిరాయ్ వస్తుంది. తేజ సజ్జా లీడ్ రోల్ లో వస్తున్న ఈ సినిమాను కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేశాడు. ఈ సినిమాలో మంచు మనోజ్ కూడా నటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 5న ఘాటి వర్సెస్ మిరాయ్ మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగబోతుంది.

# బాలయ్య డబుల్ యాక్షన్.. మళ్లీ దుమ్ము దుమారమే!

నటనింహా బాలకృష్ణ ఫుల్ స్వింగ్ లో ఉన్నారు. సక్సెస్ లు మీద సక్సెస్ లు కొట్టకుని వెళ్లిపోతున్నారు. ఎలాంటి కథనైనా హిట్ చేయడం బాలయ్య కే సొంతమన్న రేంజ్ లో విజయాలు చెంత చేరుతున్నాయి. బోయపాటితో డబుల్ హ్యాట్రిక్ ప్లానింగ్ లో భాగంగానే -అఖండ 2- ని పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై పాన్ ఇండియాలో ఏ రేంజ్ లో అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ఇందులో బాలయ్య డ్యూయెల్ రోల్ తో మెప్పించబోతున్నారు. బోయపాటి సినిమాల్లో బాలయ్య డబుల్ యాక్షన్ ఏ రేంజ్ లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు.రెండు పాత్రలను పోటా పోటీగా తీర్చిదిద్దడం ఆయన ప్రత్యేకత. దీంతో -అఖండ 2- లోనూ అదే స్థాయిలో ఉంటాయని అంచనాలు భారీగా ఉన్నాయి. సెప్టెంబర్ రిలీజ్ తేదీ ఎప్పుడొస్తుందా? అని నందమూరి అభి మానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే మరో యాక్షన్ మేకర్ గోపీచంద్ మలినేనితో కొత్త ప్రాజెక్ట్ లాక్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా స్టోరీ పై ఇంట్రెస్టింగ్ డిస్కషన్ షురూ అయింది. గోపీచంద్ స్క్రిప్ట్ సిద్దం చేసి లాక్ చేసి పెట్టినట్లు తెలుస్తోంది. ఇదొక సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రమట.బాలయ్య మాస్ ఇమేజ్ ని దృష్టి లో పెట్టుకుని యాక్షన్ పీక్స్ లో నే కథలో భాగం చేసారుట. మూల కథ చాలా కొత్తగా ఉంటుందని... దాన్ని బేస్ చేసుకునే అద్భుతమైన సన్నివేశాలు...యాక్షన్ సీన్స్ డిజైన్ చేయి స్తున్నాడుట. రెగ్యులర్ యాక్షన్ సన్నివేశాలకు భిన్నంగా ఈసారి కాస్త కొత్తగా ప్లాన్ చేస్తున్నారుట. అఖండ 2 హిట్ తర్వాత బాలయ్య రేంజ్ ఆకాశన్నంటుతోంది. అవన్నీ దృష్టిలో పెట్టుకునే గోపీచంద్ మలినేని బాలయ్యని నెక్స్ట్ లెవల్ యాక్షన్ స్టార్ గా ప్లాన్ చేస్తున్నట్లు కనిపిస్తుంది.అలాగే సినిమాలో బాలయ్య ద్విపాత్రాభినయంలోనే కనిపిస్తారుట. దీనికి సంబంధించి గోపీచంద్ కొన్ని రోజుల క్రితమే ఎక్స్ వేదికగా ఓ హింట్ ఇచ్చారు. గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్. ఈసారి గర్జన మరింత గట్టిగా ఉంటుందని, సౌండింగ్ తో థియేటర్లు దద్దరిల్లిపోతాయని థమన్ రేంజ్ లో ఎలివేషన్ ఇచ్చారు. తాజాగా స్టోరీ లైన్ తో రావడంతో బాలయ్య అభిమానులకు డబుల్ కిక్ లా మారింది. అదీ సింహం 111వ చిత్రం సంగతి.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్ తో అడ్వాన్స్ డ్ టెక్నాలజీతో సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ రూపొందిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ డ్రామాగా రానున్న ఆ మూవీ బడ్జెట్ రూ.800 కోట్లు అని సమాచారం. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుగుతోంది. భారీ సెట్ లో మేకర్స్ కీలక సీన్స్ ను షూట్ చేస్తున్నారని సమాచారం. అయితే బన్నీ- అట్లీ ప్రాజెక్ట్ కు సంబంధించి ఎప్పుడెప్పుడు కొత్త అప్డేట్స్ వస్తాయోనని అంతా వెయిట్ చేస్తుంటారు. సినిమాకు వర్క్ చేస్తున్న వారు.. ఎవరు కనిపించినా విలేకరులు అడుగుతుంటారు. కానీ అప్డేట్ ఇచ్చేందుకు ఇప్పుడు ఓ ఒక్కరికి కూడా ఛాన్స్ లేదని తెలుస్తోంది. రీసెంట్ గా బన్నీ, అట్లీ మూవీ పనులు పర్యవేక్షిస్తున్న నిర్మాత బన్నీ వాస్ కు ఓ ఈవెంట్ లో అల్లు అర్జున్ కొత్త మూవీ గురించి ఏమైనా చెబుతారా అని అడగ్గా.. నో అన్నారు. ఈ దశలో ఎటువంటి సమాచారం పంచుకోబోమని ఆయన స్పష్టం చేశారు. సన్ పిక్చర్స్ బ్యానర్ తో అందరికీ నాన్ డిస్ క్లోజర్ అగ్రిమెంట్ ఉందని కూడా వెల్లడించారు. దీంతో ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అది నిజమేనని తెలుస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ మొత్తం తారాగణం, సిబ్బందితో కఠినమైన నాన్ డిస్ క్లోజర్ అగ్రిమెంట్ చేసుకుందట. బ్యానర్ తప్ప మరెవరూ కూడా అధికారిక అప్డేట్స్ ఇవ్వకూడదని తేల్చి చెప్పిందట. ఇది బన్నీ అభిమానులను కాస్త నిరాశ పరిచే విషయమే.అయితే మేకర్స్ మాత్రం ఎప్పటికప్పుడు సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ను ఇస్తే మాత్రం అభిమానులు ఫుల్ ఖుషీ అవుతారు. ఆ విషయంలో మేకర్స్ ఏం చేస్తారో చూడాలి. అదే సమయంలో సినిమాలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని సమాచారం. మరికొందరేమో ఐకాన్ స్టార్ రోల్ మూడు కోణాల్లో సాగుతుందని చెబుతున్నారు. ఇంటర్నేషన్ స్టాండర్డ్స్ తో రూపొందుతున్న ఆ సినిమాలో ముగ్గురు కథానాయికలు సందడి చేయనున్నారు. బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకొణె ఒక హీరోయిన్ గా నటిస్తున్నట్లు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న కూడా నటిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మూవీలో మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు విజువల్ ఎఫెక్ట్సకి పెద్దపీట వేస్తున్నారని సినీ వర్గాల్లో వినికిడి.

# బన్నీ- అట్లీ మూవీ.. ఏ ఒక్కరికీ ఆ ఛాన్స్ లేదు!








# తళుకు బెలుకుల అందాలతో కట్టిపడేస్తున్న నిధి అగర్వాల్!

తెలుగు ,తమిళ చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ సంపాదించుకున్న హీరోయిన్ లలో నిధి అగర్వాల్ కూడా ఒకరు. ఈ అమ్మడు 2017లో వచ్చిన 'మున్నా మైకేల్' అనే చిత్రం ద్వారా బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2018లో 'సవ్యసాచి' అనే చిత్రంతో నాగచైతన్యకు జోడిగా నటించి తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్ సినిమాలతో హీరోయిన్ గా భారీ పాపులారిటీ అందుకున్నది. 2021లో తమిళ సినిమా ఈశ్వరన్ తో ఎంట్రీ ఇచ్చిన నిధి అగర్వాల్.. ఆ తర్వాత ఎన్నో చిత్రాలలో నటించింది. ఇటీవల పవన్ కళ్యాణ్ తో హరిహర వీరమల్లు సినిమాలో కూడా నటించింది.అలా వరుస సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో కూడా అంతే యాక్టివ్ గా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. నిరంతరం అభిమానులను ఖుషీ చేసేలా తన అందచందాలతో ఆకట్టుకుంటూ ఉంటుంది. తన సినిమా అప్డేట్లనే కాకుండా తనకు సంబంధించిన ఎలాంటి విషయాన్నైనా తెలియజేస్తూ ఉంటుంది నిధి అగర్వాల్. ఇప్పుడు తాజాగా ఈ ముద్దుగుమ్మ క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలకు క్యాప్షన్ గా సీతాకోకచిలుక సింబల్ ను జోడించింది. ఈ ఫొటోస్ చూసిన అభిమానులు నిధి అగర్వాల్ చాలా క్యూట్ గా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఒక్కో ఫోటోలో ఒక్కో యాంగిల్ లో ఫోజులిచ్చిన నిధి అగర్వాల్.. మిర్రర్ పొదిగిన డ్రెస్ ధరించి.. తళుకు బెలుకుల అందాలలో పాక్షికంగా ఎద అందాలు చూపిస్తూ రెచ్చగొట్టింది.. చిన్నటి స్మైల్ తో ఈ ఫోటోలకు మరింత అందాన్ని జోడించండి. నిధి అగర్వాల్ షేర్ చేసిన కొన్ని సెకండ్లలోనే ఫోటోలు తెగ వైరల్ గా మారుతున్నాయి. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల విషయానికి వస్తే.. ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ చిత్రంలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. ఈమెతోపాటు మాళవిక మోహనన్, రిద్ది కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ప్రముఖ కమెడియన్ యోగి బాబు, బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ కూడా ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. మారుతీ దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా కొంత భాగం షూటింగ్ మిగిలి ఉంది.అందుకే డిసెంబర్ 5న విడుదల చేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు వాయిదా పడింది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ అవ్వడం ఖాయమని సమాచారం.నిధి అగర్వాల్ కెరియర్ విషయానికి వస్తే.. 2014లో యమహా ఫాసినో మిస్ దివా లో ఫైనల్స్ వరకు వచ్చి కిరీటం సొంతం చేసుకోలేకపోయింది. ఇక 2017లో టైగర్ ష్రాఫ్ హీరోగా వచ్చిన మున్నా మైఖేల్ అనే సినిమాతో హీరోయిన్ గా తొలిసారి అడుగులు వేసింది. ఇక సినిమాలే కాకుండా పలు మ్యూజిక్ వీడియో లు కూడా చేసింది.